# ఆర్థిక సాయం అందజేత



## ఎస్ ఆర్ కే డైరి చెర్మెన్ బండారి మారుతీ

వాస్తవం : జమ్మికుంట

ఎస్ ఆర్ కే డైరి అధినేత బండారి మారుతి ఆధ్వర్యంలో డైరిలో పనిచేస్తున్నటువంటి విలాసాగర్ గ్రామానికి చెందిన రచ్చపల్లి లావణ్య సుమన్ వారి కూతురు మౌనిక నూతన వస్త్రాలంకరణ భాగంగా 1500 రూపాయలు పట్టిలకు,50 కేజీల బియ్యం సహాయం అందజేయడం జరిగింది.డైరి సిబ్బంది పాల్గొని మౌనికను ఆశీర్వదించారు. రచ్చపల్లి లావణ్య సుమన్ వారు ఎస్ ఆర్ కే డైరి చెర్మెన్ బండారి మారుతీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ కే డైరి సిబ్బంది పాల్గొన్నారు.

# రామగుండం రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ



వాస్తవం : గోదావరిఖని

స్థానిక గోదావరిఖని చౌరస్తాలో పోలాడి శ్రీనివాస్ తల్లి దండ్రుల జ్ఞాపకార్థం ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బల్మూరి అమరేందర్రావు, చందుపట్ల మల్లారెడ్డి, తూముల అశోక్ రావు,నిట్టూరి జీవన్ బాబు, కొమురవెల్లి సుధాకర్ రావు, నడిపెల్లి కృపాకర్ రావు, సాగి అనిల్ రావు, బండారి ఓదెలు, జాహిద్ పాషా, మేకల సమ్మన్న, కనుకుంట్ల రమేష్, బూరుగు వంశీకృష్ణ, గుండవరపు రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రవీణ్ శర్మకు బాల సాహిత్య సత్కారం



వాస్తవం : ఏర్గట్ల

బాల సాహిత్యంలో విశేషమైన కృషి చేస్తున్న బాల సాహితీవేత్తలకు, ఉపాధ్యాయులకు తెలంగాణ సారస్వత పరిషత్తు హైదరాబాద్ వారు సత్కారాలు నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగా నిజామాబాద్ జిల్లాలో బాల సాహిత్యములో విశేషమైన కృషి చేస్తూ విద్యార్థుల చేత అనేక ప్రక్రియలలో పుస్తకాలను ప్రచురింప చేస్తూ, సాహిత్య రంగంలో విద్యార్థులు అనేక పోటీలలో విజయాలు సాధించే విధంగా వారిలో ఉన్న సృజనాత్మకను నైపుణ్యాన్ని, ప్రతిభను బయటకు తీస్తూ.. రాష్ట్ర, జాతీయస్థాయిలో చక్కని గుర్తింపును విద్యార్థులు అందుకునే విధంగా కృషి చేస్తున్న ఏర్గట్ల ఉన్నత పాఠశాలలో తెలుగు పండితులుగా పనిచేస్తున్న ప్రవీణ్ శర్మ ఈసత్కారం అందుకోబోతున్నారు.ఈ సందర్భంగా ప్రవీణ్ శర్మ మాట్లాడుతూ విద్యార్థులచే అనేక ప్రక్రియలలో పుస్తకాలను ఆవిష్కరింపచేసినందుకు,బాలసాహిత్యంలో విశేషమైన కృషి చేస్తున్నందుకు ఈ సత్కారాన్ని అందజేస్తున్నారని తెలియజేశారు.ఈనెల 25వ తేదీన హైదరాబాదులోని తెలంగాణ సార స్వత పరిషత్ సమావేశ మందిరంలో పరిషత్ అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి,పద్మభూషణ్ శాంత బయోటెక్ వ్యవస్థాపకులు వరప్రసాద్ రెడ్డి,విశ్రాంతఐఏఎస్ రమణాచారి చేతులమీదుగాఈసత్కారం అందుకోబోతున్నట్లు తెలిపారు.

# దాతల సహకారంతో పేదలకు అన్నదానం

**పుట్టినరోజు, పెళ్లిరోజు, తదితర శుభ కార్యక్రమాలకు విరాళాలు అందిస్తున్న దాతలు**
**1485 వ రోజుగా అన్నదానం**
**మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**



వాస్తవం : వేములవాడ

పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంతో పాటు పట్టణంలోని ప్రముఖ ఆలయాల ముందు యాచకులకు, అన్నార్తులకు, అభాగ్యులకు, పేదలకు దాతల సహకారంతో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యాన్నదానం కార్యక్రమం కొనసాగుతుంది.దాతల సహకారంతో 1485 వ రోజుగా శనివారం వేములవాడ పట్టణంలోని లక్ష్మీ గణపతి కాంప్లెక్స్, రాజన్న, భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . అన్నదాతలుగా పెళ్లిరోజు సందర్భంగా కుంభం పద్మ- సత్యం దంపతులు, దొర్నాల లలిత - నరేంద్ర దంపతులు, తీగల భూదేవి జ్ఞాపకార్థం వీరి భర్త భూమయ్య, కూతుళ్లు, అల్లుళ్ల మనుమలు, మనుమరాళ్లు, శాశ్వత దాతలు జువ్వాడి వెంకటేశ్వరరావు- స్నేహలత దంపతులు, ప్రతాప సంపత్- స్వప్న దంపతులు, నగుబోతు రవీందర్- జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ - సాంబశివు దంపతులు, దేవరాజు- ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు ప్రజ్ఞ -శరత్ చంద్ర దంపతులు, శిరీష- సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ల సహాయ సహకారాలతో అన్నదానం కార్యక్రమం నిర్వహించినట్లు ట్రస్ట్ ప్రతినిధులు వెల్లడించారు.పేదలకు జన్మదిన, వివాహ దిన, తదితర శుభకార్యాలు పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమానికి సహకారం అందించాలనుకునే దాతలు ట్రస్టు సభ్యులను సంప్రదించాలని ట్రస్ట్ నిర్వాహకులు ఉ మధు మహేష్ కోరారు.ఈ అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, నాగుల చంద్రశేఖర్, పొలాస రాజేందర్, సగ్గు రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి 75 కిలోల బియ్యం అందజేత



వాస్తవం : చెన్నూర్ ఆర్సి

ఇటీవల కోటపల్లి మండలం అర్జున్ గుట్ట గ్రామంలో మృతి చెందిన పెద్దపోలు సమ్మయ్య, ఆయన కుటుంబ సభ్యులు భార్య భాగ్య,బిడ్డ రాధిక,కొడుకు సాయిరాం,కుటుంబ సభ్యులకు భారత రాష్ట్ర సమితి నాయకులు ప్రభుత్వ విప్ మాజీ పెద్దపెల్లి పార్లమెంట్ సభ్యులు మంచిర్యాల జిల్లా బి ఆర్ ఎస్.పార్టీ అధ్యక్షులు బాల్క సుమన్ అన్న మాజీ ఎంపీపీ వాల శ్రీనివాస్ రావు మండల పార్టీ యూత్ అధ్యక్షులు మరిశెట్టి విద్య సాగర్ అనుసరంశం కోటపెల్లి మండలం అర్జున్ గుట్ట గ్రామంలోని ఇటీవల అనారోగ్యంతో మరణించిన పెద్దపోల్ సమ్మయ్య గౌడ్ వారి పెద్ద కర్మకి వారి కుటుంబాన్ని కలిసిన బి ఆర్ ఎస్ కార్యకర్తలు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి పెద్దపోలు సమ్మయ్య గౌడ్ పెద్ద కార్మకి 75కిలోల బియ్యం సాయం చేయడం జరిగింది ఇందులో బి ఆర్ ఎస్ ముఖ్య కార్యకర్తలు మాజీ ఉపసర్పంచ్ కుర్సింగా సమ్మయ్య వాడ్ మెంబర్,రేణుకుంట్ల సంతోష్ గడిపెల్లి సమ్మయ్య కోడిప సంతోష్ కావిరి సంతోష్ కావిరి రవి జక్కుల మనోజ్ మద్దికల సంపత్ బుర్తి సురేష్ అట్టెలా ప్రభాకర్ బూర్తి అనిల్,సుంకరి రాజు సుంకరి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు నిర్వహణ లోపం

## వర్షంతో తడిసి ముద్దైతున్న వడ్లు





వాస్తవం: కోనరావుపేట

వ్యవసాయమే జీవనాధారంగా బతుకుతున్న రైతుల గోస పరిస్థితి పాత లెక్క ఉన్నాయి. నెలరోజుల క్రితం ప్రారంభించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో దాన్యం కుప్పలు అలాగే ఉన్నాయి. జిల్లా ఉన్నతాధికారులు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలని, హమాలి, లారీల కొరతలు లేకుండా ఎప్పటికప్పుడే చర్యలు చేపట్టాలని ఆదేశించినప్పటికీ అమలు కాలేకపోతున్నారు. వాతావరణం లో నెలకొన్న ప్రతికూల పరిస్థితుల్లో వర్షం కురిపించగా వరి ధాన్యం కేంద్రాల్లో తేమ శాతం అయినప్పటికీ కాంటాలు వేయలేకపోతున్నారు. దాంతో వర్షంతో ధాన్యం తడిసి ముద్దైవుతున్నాయి.కాంటలు వేసినా లారీలు రాలేక అక్కడే ఉంటున్నాయి. అకాల వర్షంతో లారీలతో మిల్లర్లకు తరలించేందుకు సిద్ధమైన లారీల కొరతే కారణమని బాధిత రైతులు అంటున్నారు. కోనరావుపేట మండల కేంద్రంతో పలు గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. తమ వరి ధాన్యాన్ని కాంటాలు వేసి తక్షణం లారీలతో మిల్లర్లకు, గోదాం లను తరలించాలని రెండు రోజుల క్రితం మండలంలోని వట్టిమల్ల గ్రామంలో రైతులు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. నెలరోజుల క్రితం ప్రారంభమైన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో దాదాపు 50 శాతం కాంటాలు వేసి తరలించారు. మిగతా ధాన్యం అలాగే ఉంటుంది. వాతావరణం లో ప్రతికూల పరిస్థితి ఉండగా రైతుల గుండెల్లో పరుగులు తీస్తుంది. అధికారులు రైతుల పరిస్థితిని చూసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా తేమ శాతం సమోదు కాగానే అప్పటికప్పుడే ధాన్యం తరలించేలా చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమాన, జైలు తప్పదు

## రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

మద్యం సేవించి నడిపిస్తే కఠిన చర్యలు తప్పదని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే హెచ్చరించారు.రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం జిల్లా ఎస్పీ మహేష్ బి గితే వివరించారు.రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా గడిచిన నాలుగు నెలల్లో వివిధ పోలీస్ స్టేషన్ ల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన 2161 మంది మందుబాబులకు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించి కోర్ట్ ద్వారా జరిమానాలు, 43 మందికి జైలు శిక్షలు విధించడం జరిగిందని,మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణం అయితే అట్టి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని, జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు, వాహన తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, తరచు డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన



వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని ఆ యొక్క లైసెన్స్ రద్దుకు సంబంధిత రవాణా శాఖ అధికారులకు సిఫారస్సు చేయడం జరుగుతుందన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్రమం తప్పకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహించడంతోపాటుట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.అలాగే మైనర్ లు వాహనాలు నడుపుతు పట్టుపడితే వారి తల్లదండ్రులకు బాధ్యత వహించాలని హెచ్చరించారు.వాహనదారులు,రోడ్డు నియమాలు పాటిస్తు పోలీస్ వారికి సహకరించాలని కోరారు.తాగి వాహనాలు నడపవద్దని తద్వారా జరిగే ప్రమాదాలను కుటుంబ ఆర్థిక పరిస్థితులు చితికిపోయే అంశాలపై పోలీస్ శాఖ వారు కౌన్సిలింగ్ ద్వారా వివరించడం జరుగుతుందని, పట్టుబడిన వారిని వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహిస్తూ కోర్టులో హాజరు చేయడం జరుగుతుందని, మద్యం సేవించి మొదటిసారి పట్టుబడిన రెండవసారి పట్టుబడిన వారు సేవించిన మద్యం మోతాదులను బట్టి తప్పనిసరిగా శిక్షలు విధించబడతాయని, ట్రాఫిక్ నియంత్రణపైన,మద్యం తాగి వాహనాలు నడిపేవారిపైన కఠినంగా వ్యవహరించడమే కాకుండా వారికి నిరంతరం కౌన్సిలింగ్‌లు ఇవ్వడం, సూచనలు చేయడం, అంతే కాకపాఠశాలలకు, కళాశాలలకు వెళ్లి విద్యార్థులతో మమేకమై పాటించాల్సిన నియమాలు వివరించడం వంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.

## కోటి రూపాయల ప్రమాద భీమా అందజేసిన బ్యాంక్ ఉద్యోగులు




వాస్తవం : క్యాతన్ పల్లి

రామకృష్ణపూర్ పట్టణానికి చెందిన కమిషెట్టి కిరణ్ కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదం లోమరణించాడు.మృతుడు ,కాశీపేట 2 ఘనికి చెందిన సింగరేణి కార్మికుడు, ఎలాంటి భీమా ప్రీమియం చెల్లించకుండా కేవలం సింగరేణి ఎస్, బి, ఐ, మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం ఎస్,బి, ఐ, సాలరీ అకౌంట్, లొ మెయింటైన్ చేసినందుకు కోటి రూపాయల భీమా మంజూరు చేసింది.ఈ చెక్‌ను నామిని అయినమృతుని భార్య కొమిశెట్టి కోమల కురామక్కృష్ణపూర్ ఎస్, బి, ఐ, బ్రాంచ్ మేనేజర్ బ్యాంక్ ఆవరణలో మంచిర్యాల ఎస్బిఐ రీజినల్ మేనేజర్ రితేష్ కుమార్ గుప్త ఆర్, బి, ఓ, సి , వి, ఈ, చీఫ్ మేనేజర్ శ్రీనివాస్ మూర్తి, శనివారం మృతుని కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ గుగులోత్ గోపాల్, బ్యాంక్ స్టాఫ్ ప్రశాంత్,రామ కార్తిక్, వెంకటేశ్,రాజేంద్ర ప్రసాద్ , చందు, రమాదేవి, పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం



వాస్తవం : ఏర్గట్ల

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగే వేసవి శిక్షణా శిబిరం మండల కేంద్రం ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖాధికారి బి.ఆనంద్ రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి ఆనందరావు మాట్లాడుతూ…. ఈ శిబిరంలో మ్యూజిక్,డ్యాన్సింగ్, యోగా, గణితం , ఆంగ్లంలో మెళకువలు మొదలైన అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుంది. విద్యార్థులకు మధ్యలో స్నాక్స్ కూడా అందించడం జరుగుతుంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈకార్యక్రమంలో ఏర్గట్ల ఉన్నత పాఠశాల పీడీ జ్యోతి , సీపీపీ లు పాల్గొన్నారు.

## మే 20న జరిగే సమ్మె వాయిదా కార్మిక వర్గాన్ని నిరాయుధులుగా చేయడమే

వాస్తవం : గోదావరిఖని ఆర్ సి

ఈ రోజు గోదావరిఖని ప్రెస్ క్లబ్బులో మే20వ తేదీ సమ్మె వాయిదా IFTU జాతీయ కమిటీ వైఖరి పై ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.ఈ ప్రెస్ మీట్‌లో IFTU రాష్ట్ర అధ్యక్షులు ఐ. కృష్ణ , రాష్ట్ర కార్యదర్శి ఆకుల వెంకన్న మాట్లాడుతూ .. మే 20 సమ్మెను వాయిదా వేసిన పది కేంద్ర కార్మిక సంఘాల నిర్ణయం కార్మికులను నిరాయుధులను చేశాయి మోడీ ప్రభుత్వానికి కార్మిక వర్గంపై జరుగుతున్న దాడులకు మరింత భూతం ఇస్తాయని సరిహద్దుల్లో కాల్పుల విరమణ జరిగి దేశంలో సాధారణ పరిస్థితిలో నెలకొన్నప్పుడు కార్మిక వర్గం తన హక్కులపై దాడులకు వ్యతిరేకంగా పోరాటాన్ని ఎందుకు వాయిదా వేయాలని ప్రశ్నించారు.గతంలో రెండు రోజుల సమ్మెను ఇప్పుడు ఒక రోజుకి తగ్గించి పిలుపు ఇవ్వడమే బలహీనమైన పిలుపు అవుతుందన్నారు నిజానికి ఎన్నికల ప్రయోజనాల కోసం కాకుండా హక్కులను కాపాడుకోవడానికి పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.మే 20 సమ్మెను వాయిదా వేయటం సరైనటువంటిది కాదని దీనిని ఐ ఎఫ్ టీ యు తీవ్రంగా ఖండిస్తూ దేశ లో ఉన్నటువంటి పరిస్థితుల దృష్ట్యా సమ్మె వాయిదా వేస్తున్నామని జాతీయస్థాయిలో ట్రేడ్ యూనియన్ల సమావేశము అయ్యి జులై 9 కి వాయిదా వేశారని. వాస్తవానికి యుద్ధము ఆగిపోయి యుద్ధ వాతావరణం




అనేది లేకుండా పోయింది. దేశవ్యాప్త సమ్మెకు కార్మికుల సిద్ధంగా ఉన్న పృటికీ. అఖిల భారత స్థాయిలో IFTU ఆహ్వానించకుండా IFTUతో చర్చించకుండానే సమ్మె వాయిదా వేశారు. అయినప్పటికీ మేము ఐక్య పోరాటాలకు వ్యతిరేకం కాదని జులై 9న జరిగే సమ్మెలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని, మే 20న కార్మికులు ప్రదేశాల్లో పరిశ్రమలు నాలుగు లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని IFTU తన వైఖరి వివరించింది.ఈ ప్రెస్ మీట్‌లో ఐ ఎఫ్ టీ యు జిల్లా అధ్యక్షులు ఈ నరేష్, ఉపాధ్యక్షులు చిలుక శంకర్ , ప్రధాన కార్యదర్శి బి అశోక్,జిల్లా నాయకులు ఐ రాజేశం , ఎం కొమరయ్య , ఎడ్ల రవికుమార్ , లింగయ్య, ఐ సాంబయ్య,దుర్గం పోచయ్య, సారయ్య , శ్రీనివాస్ . తదితరులు పాల్గొన్నారు.

## హ్యాండ్లూమ్ టెక్నాలజీ డిప్లొమాకు అవగాహన సదస్సు

### వరంగల్ జిల్లా విద్యార్థులకు అవకాశం

వాస్తవం : వరంగల్ ఆర్ సి

వరంగల్ జిల్లా కొత్తవాడలోని పద్మశాలి వెల్ఫేర్ ట్రస్ట్ భవన్‌లో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ (ఐ.ఐ.హెచ్.టి) లో రెండవ సంవత్సర అడ్మిషన్ల కోసం అవగాహన సదస్సు జరిగింది. ముఖ్య అతిథులుగా టెక్స్టైల్ శాఖ ఓఎస్డి వి. హిమజా కుమార్, వైస్ ప్రిన్సిపల్ ఐ.ఐ.హెచ్.టి, హైదరాబాద్ మరియు టీపీసీసీ చేనేత విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్ప వెంకటేశ్వర్లు నేత పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిప్ప వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గతంలో తెలంగాణ విద్యార్థులు తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ లోని కాలేజీల్లో సీట్లు పొందేందుకు కష్టపడ్డ పరిస్థితిని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వరంగల్‌లో కాకతీయ టెక్స్టైల్ పార్క్‌కు అనుబంధంగా టెక్స్టైల్ ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటుకు కృషి చేసినట్టు తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ నాంపల్లిలోని శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రాంగణంలో 60 సీట్లతో డిప్లొమా కోర్సు ప్రారంభించబడిందని చెప్పారు. వి. హిమజా కుమార్ మాట్లాడుతూ పదవ తరగతి ఉత్తీర్ణతతో పాటు వయోపరిమితి (బీసీ, జనరల్‌కు 23 సం., ఎస్సీ,



ఎస్టీకి 25 సం.)తో విద్యార్థులు అర్హత కలిగి ఉండాలని చెప్పారు. మూడు సంవత్సరాల (ఆరు సెమిస్టర్లు) కోర్సుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతివిద్యార్థికి రూ.2,500 స్టైఫండ్ ఇస్తుందన్నారు. వార్షికంగా రూ.4,050 ఫీజుగా మాత్రమే చెల్లించాలన్నారు. అవసరమైన దరఖాస్తులు చేనేత శాఖ కమిషనర్ కార్యాలయం, నాంపల్లి లేదా జిల్లా చేనేత శాఖ కార్యాలయాల్లో సమర్పించవలసి ఉంటుంది. కార్యక్రమానికి శ్రీకాంత్ రెడ్డి అధ్యక్షత వహించగా పలువురు చేనేత నాయకులు, సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# వ్యాయామం చెయ్యండి-ఆరోగ్యంగా ఉండండి జి.యంలు

వాస్తవం : రామగిరి

ప్రతి రోజు వ్యాయామం చేస్తూ ఆరోగ్యంగా ఉండాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. శనివారం ప్రపంచ రక్తపోటు దినోత్సవం పురస్కరించుకొని జి.యం కార్యాలయం నందు నిర్వహించిన అవగాహనా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, విశిష్ట అతిథిగా హెచ్.ఆర్.డి జనరల్ మేనేజర్ గుంజపడుగు రఘుపతి హాజరై ప్రారంభించారు. ముందుగా రక్తపోటుపై అవగాహన కల్పించేందుకు ముద్రించిన కర పత్రాలను ఆవిష్కరించి, ఉద్యోగులకు అందజేశారు. అనంతరం సెంటినరీ కాలనీ డిస్పెన్సరీ విభాగాధిపతి డాక్టర్ కల్యాణ చక్రవర్తి ఆధ్వర్యంలో జి.యం కార్యాలయంలో పని చేస్తున్న అధికారులకు, ఉద్యోగులకు బి.పి, షుగర్ పరీక్షలు చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ నిర్ణీత కాల వ్యవధిలో వైద్య పరీక్షలు చేయించుకుంటూ, వైద్యుల సలహా మేరకు ఆహార అలవాట్లు పాటిస్తూ వారు సూచించిన విధంగా ఔషధాలు వాడాలని కోరారు. ఆరోగ్యపరంగా



ఏవైనా సమస్యలు తలెత్తితే నిర్లక్ష్యం చేయకుండా, వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరారు. అలాగే ప్రతిరోజు 30 నిమిషాల పాటు వ్యాయామం చేయడం, పోషక విలువలు ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవడం, చెడు అలవాట్లకు దూరంగా ఉండడం లాంటి ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అభిప్రాయం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు సంతోష్ కుమార్, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం కార్యదర్శి గ్రంధి శ్రీనివాసరావు, ఎస్పోటుజియంలు బండి సత్యనారాయణ, బి.వి.సత్యనారాయణ, విభాగాధిపతులు పి.శ్రీనివాసులు, రామ్మోహన్, కె.చంద్రశేఖర్, బి.సుదర్శనం, నాగేశ్వరరావు, సుధాకర్, ఐలయ్య, డాక్టర్ రామకృష్ణ, అధికారులు పాల్గొన్నారు.

# సూపర్ ఫాస్ట్ ట్రైన్స్ అల్టింగ్ గురించి జనరల్ మేనేజర్ ఎస్సిఆర్ ని కలిసి వినతి



వాస్తవం : పెద్దపల్లి అర్బన్

పెద్దపల్లి రైల్వేస్టేషన్లో డి.ఆర్.యు.సి.సి రైల్వే కమిటీ మెంబర్ ఎన్ది.తివారి జనరల్ మేనేజర్ ఎస్సిఆర్ ని కలిసి సాలువ తో సన్మానించినారు. తరువాత పెద్దపల్లి రైల్వే స్టేషన్ లోని వివిధ సమస్యల గురించి, సూపర్ ఫాస్ట్ ట్రైన్స్ అల్టింగ్ గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దాని పై జీఎం. స్పందించి పెద్దపల్లి లో తెలంగాణ ఎక్స్ప్రెస్ ని ఉపుదలకు ఆగుటకు అతి త్వరలోనే ఉత్తరువు ఇస్తాము అన్నారు. ఈ కార్యక్రమంలో నందకిషోర్ అటల్, విష్ణు, ప్రకాష్ మాలని తదితరులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి



వాస్తవం : వేములవాడ

వేములవాడ పట్టణ శివారు నంది కమాన్ పెట్రోల్ బంకు, వాహన షోరూం ముందు సిరిసిల్ల- కరీంనగర్ ప్రధాన రహదారిపై కరీంనగర్ రెండవ డిపోకు చెందిన ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సు ద్విచక్ర వాహనదారుడిని శనివారం ఢీకొట్టగా అక్కడికక్కడే మృతి. చెందాడు. మృతుడు కోనరావుపేట మండలం కొలనూరు గ్రామానికి చెందిన వాడిగా గుర్తించారు. సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

# శ్రీ నరసింహుని ఆలయంలో ఆధ్యాత్మికతకు తోడు అన్న ప్రసాద వితరణ

## డాక్టర్ ఆదిత్య పావని సేవా కార్యక్రమం

వాస్తవం : వరంగల్

జిల్లా గీసుకొండ మండలంలోని కొమ్మాల గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఆధ్యాత్మిక శోభ చిందించింది. భక్తిరసంతో నిండిన ఈ పవిత్ర ప్రాంగణంలో హైదరాబాదుకు చెందిన డాక్టర్ దేవులపల్లి ఆదిత్య పావని ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. పావన ఆరాధనతో ప్రారంభమైన ఈ సేవా కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టగా, భక్తులు ఆహ్లాదంగా పాల్గొన్నారు. స్వామివారి దివ్య కృపతో జరుగుతున్న ఈ అనతి కాలిక సేవా కార్యక్రమం సర్వత్రా ప్రశంసలు పొందింది. ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు, సిబ్బంది, గ్రామ



స్తులు పాల్గొని సేవాభావాన్ని చాటారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన డాక్టర్ ఆదిత్య పావనికి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి అద్దంకి నాగేశ్వరరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కాళేశ్వరం సరస్వతీ పుష్కరాల స్వాగత తోరణాలలో దళిత ఎంపీని అవమానిస్తున్న దేవాదాయ శాఖ అధికారులు, నాయకులు

## మాల మహానాడు రామగుండం నియోజకవర్గ యూత్ అధ్యక్షులు కందుగుల కుమార్

వాస్తవం అంతర్గాం

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మర్రిపల్లి గ్రామానికి చెందిన రామగుండం నియోజకవర్గం మాల మహానాడు యూత్ అధ్యక్షులు కందుగుల కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజల సొమ్ముతో నిర్వహించిన కాళేశ్వరం సరస్వతీ పుష్కరాల స్వాగత ఫ్లెక్సీలలో, కటౌట్ లలో దళిత జాతికి చెందిన పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీ ఫోటోలు పెట్టకపోవడం దళిత జాతిని అవమానపరచడమే కదా, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్నానని మైకుల్లో ఊదరగొట్టే పార్టీ శాసనసభ్యులు, పార్టీ మంత్రులు, నాయకులు ఫ్లెక్సీ లలో, కటౌట్ లలో గడ్డం వంశీ ఫో



టో పెట్టకుండా అవమానిస్తున్నారంటే ఒక సాధారణమైన దళితులకు ఏ విధమైన న్యాయం జరుగుతుందో దీనిని ప్రతి ఒక్కరు దృష్టిలో ఉంచుకోవాలని, అలాగే ప్రజల సొమ్ముతో నిర్వహించే కార్యక్రమానికి వారు ఏదో ఇంట్లో సొమ్ముతో నిర్వహిస్తున్నట్టు శాసనసభ్యులు, మంత్రులు అనునయుల నచ్చిన వారి ఫోటోలను మాత్రమే దేవాదాయ శాఖ వారు కావచ్చు, పార్టీ నాయకులు కావచ్చు, ఫ్లెక్సీ లలో మా దళిత నాయకుడైనటువంటి పెద్ద పెల్లి పార్లమెంటు శాసన సభ్యులు, యువనేత గడ్డం వంశీకృష్ణ ఫోటోలు లేకుండా ఫ్లెక్సీలు కొట్టించడం మా దళిత జాతిని అవమానపరచడమేనని, ఇది సరైన పద్ధతి కాదని ఇది దళిత జాతి నంతటిని చిన్న చూపుతో చూడడమేనని ఇలాంటి చర్యలు దళితుల జాతి పట్ల వ్యవహరించడం సబబు కాదని మరొకసారి ఈ పద్ధతిని కొనసాగిస్తే ప్రత్యక్షంగా వారి విలువను కోల్పోతారని ప్రోటోకాల్ పాటించాలని లేనియెడల దళిత నాయకుడు గడ్డం వంశీ కోసం పార్టీలకతీతంగా, తెలంగాణ మాల మహానాడు కుల సంఘం పక్షాన, తెలంగాణ దళిత సంఘం పక్షాన పోరాటం చేయుటకు సిద్ధంగా ఉన్నామని మాల మహానాడు రామగుండం నియోజకవర్గ యూత్ అధ్యక్షులు కందుగుల కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ మాల మహానాడు యువత అధ్యక్షులు కందుగుల కుమార్, రామగుండం నియోజకవర్గం ఇన్చార్జి గాదం శ్రీనివాస్ రాష్ట్ర నాయకులు కోల శ్రీనివాస్ సీనియర్ నాయకులు చింతల ప్రసన్న, భూ పెల్లి రాజేష్, గాదం శంకర్, పెంటకోట ఆనంద్, శివ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పెంచిన మెట్రో ఛార్జీలు వెంటనే రద్దు చేయాలి

## మెట్రో రైలు డిపో ముందు వామపక్ష పార్టీల ధర్నా

వాస్తవం : ఉప్పల్

పెంచిన మెట్రో ఛార్జీలు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, వామపక్ష పార్టీలు శనివారం నాగోల్ లోని మెట్రో ప్రధాన కార్యాలయం ముందు ధర్నా చేశారు.సిపిఎం,సిపిఐ, సిపిఐ (ఎమ్ ఎల్) న్యూ డెమోక్రసీ,ఎస్.యు.సి.ఐ,ఎంసిపిఐ లు సంయుక్తంగా ఈ ధర్నా పాల్గొన్నారు.పెంచిన మెట్రో ఛార్జీలు రద్దు చేయాలని, మెట్రో నష్టాలకి యాజమాన్యమే కారణమని,నష్టాలు పుచ్చుకోవడానికి ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని,ఛార్జీల పెంపుని రద్దు చేసేందుకు, కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలు ఏం చేస్తున్నాయని కార్యకర్తలు పెద్ద ఎత్తున నినదించారు.ధర్నా అనంతరం ఎల్ అండ్ టి యాజమాన్యానికి వామపక్ష పార్టీల తరఫున వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా సిపిఎం హైదరాబాద్ సెంట్రల్ కార్యదర్శి ఎం వెంకటేష్,సిపిఎం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి పి.సత్యం మాట్లాడుతూ,ఎలాంటి ఎల్ అండ్ టి యాజమాన్యం మెట్రో ఛార్జీలు పెంచడం సరైనది కాదని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎల్ అండ్ టి యాజమాన్యం ప్రభుత్వంతో జరిగిన ఒప్పందానికి భిన్నంగా ఇప్పటికే ఛార్జీలు పెంచి ప్రయాణికుల నుండి అదనంగా వసూలు చేస్తున్నారని తిరిగి ఇప్పుడు ఛార్జీలు పెంచడం సరైనది కాదని తెలిపారు. ప్రభుత్వంతో ఎల్ అండ్ టి యాజమాన్యానికి జరిగిన ఒప్పందంలో రైల్వే నిర్వహణ ఖర్చు సగం ప్రయాణికుల నుండి మిగిలిన సగం రియల్ ఎస్టేట్ మరియు యాడ్స్ ఇతర రిటైల్ వ్యాపారాల ద్వారా సమకూర్చుకోవాలని ఉందని కానీ దానికి భిన్నంగా ఛార్జీలు పెంచడం సరైనది కాదని చెప్పారు. ఫెయిర్ ఫిక్సేషన్ కమిటీ మెట్రో నష్టాల్లో ఉందని ఛార్జీలకు సిఫార్సు చేసిందని పెంచారు. మెట్రో నష్టాలకి ఎల్ అండ్ టి యాజమాన్యమే కారణం. రోజు ఐదు లక్షల మంది ప్రయాణికుల చార్జీల ద్వారా సంవత్సరానికి 650 కోట్లు వస్తుంటే యాడ్స్ ఇతర వనరుల ద్వారా 250 కోట్లు మాత్రమే మెట్రో ఆదాయం వస్తుంది. ప్రభుత్వం ఇచ్చిన 269 ఎకరాల భూమిని సద్వినియోగం చేసుకోక, తమనష్టాలు తీర్చుకోవడానికి ఇతర వనరులు పెంచుకోక ప్రయాణికులంపై భారాలు వేయడం సరైనది కాదని చెప్పారు. దేశంలోనే ఛార్జీలు ఎక్కువగా ఉన్న మెట్రో సర్వీస్ హైదరాబాద్, తిరిగి ఇప్పుడు పెంచడం ప్రజలపై మరింత భారం పడుతుంది అని తెలిపారు. ఎల్ అండ్ టి యాజమాన్యం ఏక పక్షంగా పెంచిందా? లేదా దీనిలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు పాత్ర ఉందా? ప్రభుత్వాలు స్పందించాలని డిమాండ్ చేశారు. పెంచిన చార్జీ లు తగ్గించకపోతే ప్రయాణికులతో కలిపి భవిష్యత్తులో ప్రజా ఉద్యమాన్ని రూపకల్పన చేస్తామని తెలిపారు.సిపిఐ నాయకులు స్టాలిన్ మాట్లాడుతూ నష్టాలు వస్తున్నాయి అనే పేరుమీద చార్జీలు పెంచడం సరైనది కాదని మెట్రో యాజమాన్యం నష్టాలకు కారణమని ఇతర ప్రత్యామ్నాయలు ఆలోచించాలని డిమాండ్ చేశారు.సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు హన్మేష్ మాట్లాడుతూ, మెట్రో రైలు పర్యావరణానికి మేలు చేసేదని, ప్రజా రవాణాని లాభనష్టాలతో చూడకూడదని అవసరం అయితే ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని కోరారు.సిపిఐ ఎమ్ ఎల్ న్యూ డెమోక్రసీ నాయకురాలు ఝాన్సీ మాట్లాడుతూ ఎల్ అండ్ టి యాజమాన్యం ఇప్పటికే వివిధ రూపాల్లో ప్రజలనుంచి వసూలు చేస్తుందని తిరిగి చార్జీల భారం పెంచడం సరైనది కాదన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సీపీఎం హైదరాబాద్ కార్యదర్శి ఎం.వెంకటేష్,మేడ్చల్ జిల్లా కార్యదర్శి పి. సత్యం,సిపిఎం జిల్లాల కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.వినోద,ఎం. శ్రీనివాస్ రావు,దశరథ్,జిల్లా కమిటీ సభ్యులు జె.వెంకన్న,ఎం. నరేష్, ఆర్.సంతోష్,నాయకులు గణేష్, గౌస్,నాగరాజు,వైవి,బిష్మాచారి సిపిఐ హైదరాబాద్ జిల్లా నాయకులు స్టాలిన్, యాదగిరి, శ్రీనివాస్ సీపీఎం ఎల్ మాస్ లైన్ హైదరాబాద్ కార్యదర్శి ఎం. హన్మేష్,స్వరూప, ప్రదీప్,సీపీఎం ఎల్ న్యూ డెమోక్రసీ కార్యదర్శి ఝాన్సీ,అనురాధ,అరుణ,అనసూయ ఎంసీపీఐ (యూ) జాతీయ కార్యదర్శి అనిల్ కుమార్,ఎస్ యుసిఐ(యు ) నాయకులు తేజ,సీపీఎం ఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# గ్రామ సభలో మహిళల ఆగ్రహం

## నీటి సమస్యలు తీర్చాలంటూ గ్రామస్తుల ఆందోళన

వాస్తవం : మహబూబాబాద్

మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కళ్ళకల్ గ్రామంలోని నూతన గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి ప్రియాంక ఆధ్వర్యంలో శనివారం గ్రామసభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో కృష్ణమూర్తి హాజరై గ్రామ సభను ప్రారంభించారు.గ్రామంలో జరగవలసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చిస్తున్న సమయంలో గ్రామస్తులు,మహిళలు ఒక్కసారిగా అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.కొన్ని రోజులుగా మిషన్ భగీరథ నీరు సరిగా రావడం లేదని,గ్రామంలో చెత్త బండ్లు అన్ని వార్డుల్లోకి సరిగా తిరగడం లేదని కార్యదర్శి కి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని మండిపడ్డారు.ఒక వైపు నీటి సమస్య,మరొకవైపు చెత్త స్వీకరణ సరిగా లేక, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు.చెత్త బండ్లు రాకపోవడంతో రోడ్ల పైన వేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులను అర్థం చేసుకొని,అధికారులు తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్,గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.





# అవసరమైతే దేశంకోసం ప్రతీ ఒక్కరం సైనికులమవుతాం

## దేశసమగ్ర రక్షణకోసం ప్రధాని మోదీ సంకల్పం
## పహల్గాం సంఘటన దేశ ఆత్మపై దాడి
## 140కోట్లమందిని ఒక్కటి చేసే తిరంగాయాత్ర
## బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి

వాస్తవం : పెద్దపల్లి అర్బన్

సుందరకాశ్మీరంలోని పెహల్గాములో హిందువులపై ఉగ్రవాదులు జరిపిన దాడి భారత ఆత్మపై జరిగిన దాడిగా దేశప్రధాని నరేంద్రమోదీ అభివర్ణించడం ఆయనకు దేశప్రజలపై ఉన్న శ్రద్ధను తెలియపరుస్తోందని భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, జాతీయ కౌన్సిల్ సభ్యులు గుజ్జుల రామక్రిష్ణారెడ్డి అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వారి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల మాజీ ఎమ్మెల్యే తిరంగాయాత్ర జిల్లా కన్వీనరు కాశీపేట లింగయ్యతో కలిసి మాట్లాడుతూ,ఉగ్రవాదుల దాడి అనంతరం 140కోట్ల మంది భారతీయులు ఒక్కటై సైనికుల వెంట నిలవడటం గర్వంగా ఉందన్నారు. ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తూ ప్రజల ప్రాణాలను తీయాలని చూస్తున్న శత్రుదేశం పాకిస్తానుకు మన సైనికులు తగిన గుణపాఠ చెప్పారని ప్రశంసించారు. మరోమారు దేశంవైపు కన్నెత్తి చూస్తే ప్రపంచపటం నుండి పాకిస్తాన్ మాయమైపోవడం ఖాయమన్నారు.అవసరమైతే దేశరక్షణకోసం ప్రతీ ఒక్కరు ఒక సైనికులమవుతాం అని ఆయన స్పష్టం చేశారు.23న పెద్దపల్లిలో తిరంగాయాత్ర.. దేశసమగ్ర రక్షణ భారతప్రధాని నరేంద్రమోదీ సంకల్పమని అందుకోసం అహర్నిశలు ఆయన చేస్తున్న కృషి మరువలేనిదని గుజ్జుల పేర్కొన్నారు.పాకిస్తానుపై అఖండ విజయం సొంతం చేసుకున్న భారత సైనికుల వెంట ఉన్నమనే సంకేతాన్ని అందించేలా దేశవ్యాప్తంగా తిరంగాయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా ఈనెల 23న పెద్దపల్లి జిల్లాకేంద్రంలో భారీ తిరంగాయాత్ర నిర్వహించనున్నట్లు వివరించారు.పార్టీలకు అతీతంగా,అన్ని సంఘాలు తిరంగాయాత్రలో పాలుపంచుకోని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో తిరంగాయాత్ర కోకన్వీనరు వెళ్ళంపల్లి శ్రీనివాసరావు,నాయకులు ఠాకూర్ రాంసింగ్,పల్లె సదానందం,పర్స సమ్మయ్య,జంగ చక్రధర్ రెడ్డి,బెజ్జంకి దిలీప్ కుమార్,కడారి అశోక్ రావు,శిలివేరు ఓదెలు, భూషనవేన శ్రీనివాస్ గౌడ్, శివంగారి సతీష్,చాతరాజు రమేష్,తూడి రవీందర్, బొంకూరి చిరంజీవి,ఎండి ఫహీం,కంకణాల జ్యోతిబసు,మిట్టపల్లి వెంకటేషం,మేరుగు రవీందర్,బండ కరుణాకర్, భూషనవేని వేణు గౌడ్,కొమ్ము తిరుపతి,యెల్లంకి రాజేందర్, జనార్ధన్ రెడ్డి,శనిగరం రమేష్, గర్రెపల్లి నార్యాణస్వామి తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధిహామీ కార్మికులకు రోజు కూలి 600 ఇవ్వాలి

## 200 రోజులు పని కల్పించాలి

## జిల్లా సహాయ కార్యదర్శి సుంకరి సంపత్



వాస్తవం : శంకరపట్నం ప్రతినిధి

ఉపాధిహామీ కార్మికులకు సంవత్సరానికి 200 రోజులు పని కల్పించి రోజువారి కూలీ 600 రూపాయలు ఇవ్వాలని ఆల్ ఇండియా అగ్రికల్చర్ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి సుంకరి సంపత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఏరడపల్లి గ్రామంలోని ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించి కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గత ఆరు వారాలుగా ఉపాధి హామీ కార్మికులకు చేసిన పనికి కూలి పెండింగ్లో ఉన్నాయని అన్నారు. అదేవిధంగా గత 15 సంవత్సరాలుగా కార్మికులకు పనిముట్లు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. మన పక్కన ఉన్న కేరళ రాష్ట్రంలో రోజు కూలి 600 పదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నిధుల్ని కేటాయించి కూలి ఇస్తుందన్నారు. అదే విధంగా మన రాష్ట్రంలో కూడా కేంద్ర ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్ కు రాష్ట్ర ప్రభుత్వం కూడా కలిపి 600 రూపాయల కోరి పదే విధంగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల ఉపాధిని దెబ్బతీసే విధంగా బడ్జెట్ కేటాయింపుల్లో కోతలు విధించింది కొత్త జాబ్ కార్డు ఇవ్వడం లేదు పనిముట్ల కోసం నిధులు కేటాయించడం లేదు కార్పొరేట్ సంస్థలకు మాత్రం లక్షల కోట్ల రూపాయలు రాయితీలు కల్పించి ప్రజాతనన్నంత పెట్టుబడుదారుల జేబులు నింపుతుందన్నారు. పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని నీరుగారిచే విధంగా దాని అమలుకు నిధులు సరిగా కేటాయించకుండా ఆటంకాలు కల్పించే విధంగా కేంద్ర ప్రభుత్వం కుట్రలు పంతుందన్నారు అందుకే ఈ సమస్యలపై కష్టజీవుల కష్టానికి తగిన ఫలితం అందే విధంగా కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చేందుకు దేశవ్యాప్తంగా జూలై 9వ తేదీన దేశవ్యాప్త సమ్మెను చేయబోతున్నామని ఈ సమ్మెలో లక్షలాదిగా ఉపాధి హామీ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కనకం దుర్గ ప్రసాద్, కమిటీ సభ్యులు కనకం భూపతి, నాయకులు జాలిగం నాగయ్య, చంద్రయ్య, రాజమ్మ ,కోమల రజిత, రేణుక ,మల్లమ్మ నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ గ్రామం గంగదేవిపల్లి నుంచి కొండగట్టు అంజన్నకు పాదయాత్ర ప్రారంభం



## యూత్ కాంగ్రెస్ నేతలు వినయ్, శరన్ తెజల ఆదర్శ యత్నం

వాస్తవం : గీసుకొండ

జాతీయ ఆదర్శ గ్రామంగా పేరుగాంచిన గంగదేవిపల్లి నుంచి తొలిసారిగా కొండగట్టు అంజన్న ఆలయం వరకు పాదయాత్ర ప్రారంభమైంది. పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, ఆంజన్న భక్తులు గోనె వినయ్ కుమార్ రెడ్డి, గోనె శరన్ తెజ ఈ పాదయాత్రను ప్రారంభించారు. ఈ ఇద్దరూ కన్నెస్వాములుగా భక్తి మార్గంలో ముందడుగు వేశారు. గ్రామ ప్రజలు ఇప్పటి వరకు పాదయాత్రలు చేయకపోయినా, వీరి సంకల్పం గ్రామంలో స్ఫూర్తిదాయకంగా మారింది. పంటలు, కుటుంబాలతో నిత్యజీవితంలో నిమగ్నమైన గంగదేవిపల్లి ప్రజలకు ఇది ఒక కొత్త ఆధ్యాత్మిక సందేశంగా నిలిచే అవకాశం ఉంది. ఆధ్యాత్మికతను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో ప్రారంభించిన ఈ పాదయాత్ర, భవిష్యత్తులో మరింత మంది భక్తులను కూడా ప్రభావితం చేయనుంది. కొండగట్టు అంజన్న ఆశీస్సులతో గ్రామానికి శుభఫలితాలు చేకూరాలని భక్తులు ఆకాంక్షిస్తున్నారు.

# భక్త మార్కండేయ స్వామి విగ్రహ ప్రతిష్ట



వాస్తవం : ఉప్పల్

ఉప్పల్ డివిజన్ లక్ష్మీనారాయణ కాలనీలోని శ్రీ అభయాంజనేయ స్వామి రామలింగేశ్వర సహిత సాయిబాబా దేవస్థానంలో శ్రీ భక్త మార్కండేయ స్వామి విగ్రహ స్థిర ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహించారు. శనివారం జరిగిన స్వామివారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ,కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులతో కలిసి పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ కాలనీ అధ్యక్షులు లుకాస్,కాలనీ పెద్దలూ వెంకట్ రెడ్డి,నాగేశ్వర్ రావు,ఆలయ కమిటీ అధ్యక్షులు నామని నాగరాజు,అధ్యక్షులు పొన్నయాదగిరి ప్రధాన కార్యదర్శి బాలసుబ్రమణ్యం,ఉపాధ్యక్షులు దూబ కృష్ణ,కోశాధికారి పోచం వేణు,ఆకారపు అరుణ్,ఉపేందర్ రెడ్డి,సత్తి రెడ్డి,సందీప్,భాస్కర్,బ్రహ్మాచారి,శ్రీధర్,ప్రసాద్,పల్లె రవి,ప్రసాద్, దుర్గా ప్రసాద్,రాజ్యు గుప్తా రామ్,బ్రహ్మం శ్రీహరి సురేందర్ రెడ్డి,మదర్ వలి పూర్ణచందర్ రెడ్డి,కృష్ణ,శ్రీనుచారి,లక్ష్మి,పుష్ప,ఉష ఝాన్సీ పుష్పవతి,తదితరులు పాల్గొన్నారు.

# బండారి రాజిరెడ్డికి ఘన నివాళి



వాస్తవం : ఉప్పల్

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్ ఆధ్వర్యంలో,ఉప్పల్ తొలి ఎమ్మెల్యే కీర్తిశేషులు బండారి రాజిరెడ్డికి నాచారంలోని ఏ ఎన్ ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో పెద్ద ఎత్తున సంతాప సభ ఏర్పాటు చేశారు. సాయి జెన్ శేఖర్ మాట్లాడుతూ,రాజకీయంగా నాకు ఓనమాలు నేర్పింది బండారి రాజిరెడ్డి అంటూ కన్నీటి పర్యంతమయ్యారు. నిజాయితీకి నిలువుటద్దం బండారి రాజిరెడ్డి అంటూ రాజి రెడ్డి గుర్తు చేసుకుంటూ వారిని స్మరించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ,అన్న బండారి రాజారెడ్డి చూపిన బాటలోనే నడుస్తూ, నియోజకవర్గ ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ నిజాయితీ గల పాలనా అందిస్తానని తెలియజేశారు. రాజకీయ నాయకులు ఎందరో పుడతారు పోతారు కానీ రాజి రెడ్డి జననం ఒక చరిత్ర మరణం కూడా చరిత్రని కొనియాడారు. రాష్ట్ర చరిత్రలోనే ఏ నాయకునికి ఇంత పెద్ద ఎత్తున సంతాప సభలు ఏర్పాటు చేసిన దాఖలాలు లేవని గత వారం రోజులుగా ప్రతిరోజు రెండు మూడు కాలనీలలో సంతాప సభలు ఏర్పాటు చేయడం రాజిరెడ్డి దక్కిందన్నారు.

# స్థానిక ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకే టికెట్

## తేల్చి చెప్పిన ఎమ్మెల్యే దొంతి



వాస్తవం : నెక్కొండ

నెక్కొండ మండలం బ్లాక్ కాంగ్రెస్ సంస్థాగత సన్నాహక ఎన్నికల సమావేశం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, పీసీసీ పరిశీలకులు ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్, మేడి రవిచంద్ర, డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను శ్రమను పార్టీ గుర్తిస్తుందని, పార్టీ నాయకులు, కార్యకర్తల ఏకాభిప్రాయంతోనే స్థానిక సంస్థల ఎన్నికలలో అభ్యర్థులకు టికెట్లు అని ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి స్పష్టం చేశారు. మన నియోజకవర్గంలో మెజార్టీ స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంటుందని పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను అన్ని రకాలుగా ఆదుకుంటానని హామీ ఇచ్చారు ప్రతి ఒక్కరూ పార్టీ కోసం కష్టపడి సర్పంచ్ ఎంపీటీసీ అధిక స్థానాలు గెలవాలని సూచించారు. ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే నర్సంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఏకతాటిపై ఉందని అన్నారు. డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో మాధవ రెడ్డి సీనియర్ నాయకులు అని వారికి అధిష్ఠానం తగిన స్థానం కల్పించాలని పార్టీ పదవులు చేపట్టిన వారు కార్యకర్తలను నాయకులను సమన్వయం చేసుకొని మరింత మెరుగ్గా పని చేయాలని కోరారు. కార్యక్రమంలో పీసీసీ మెంబర్ సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నర్సంపేట మార్కెట్ ఛైర్మన్ పాలాయి శ్రీనివాస్, నెక్కొండ మార్కెట్ ఛైర్మన్ రావుల హరీష్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు దేవేందర్ రావు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పార్వతమ్మ, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి, మండల అధ్యక్షులు బక్కి అశోక్, గోపాల్ నాయక్, హరిబాబు, పీఏసీఎస్ ఛైర్మన్లు దామోదర్ రెడ్డి, రమణా రెడ్డి, నెక్కొండ పట్టణ అధ్యక్షుడు హరిబాబు,తదితరులు పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

వాస్తవం : కేసముద్రం

కేసముద్రం మండల రైతు వేదికలో అను రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు ప్రోగ్రాం ద్వారా రైతులకు శాస్త్రవేత్తలు పలు సూచనలు చేయడం జరిగింది. శాస్త్రవేత్తలు మాట్లాడుతూ రైతులకు వరీ సాగు ఖర్చు తగ్గించుకోవాలిఅవసరమేరకు మందులనుపిచికారిచేసిమేలాఆరోగ్యాన్నికాపాడాలని విత్తనాలు పురుగు మందుల మరియు ఎరువుల రసీదులుభద్రపరుచుకోవాలి. సాగునీటినిఆదాచేసుకోవాలిపంటమార్పిడిచేసుకోవాలి చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడుకోవాలి పచ్చిరొట్ట ఎరువులు,పశువుల పెంట, చెరువు మట్టి వలన కలిగే ఉపయోగాలు. ఈ విధమైన సలహాలు చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ వచ్చే వానకాలం సీజన్ 2025-26 గాను వివిధ పంటలలో సాగు చేసే వివిధ రకాల విత్తనాలు మరియు మేలైన యాజమాన్య పద్ధతులు,వరి పంటలో నేరుగా విత్తనాలు వెదజల్లి మంచి దిగబడులు పొందే మీద సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. రైతులు పురాతన మూస పద్ధతులను విడనాడి,నూతన వ్యవసాయ పద్ధతులను అనుసరించి, ఖర్చులను తగ్గించి మంచి దిగబడులు, పొందాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో,ముఖ్య అతిథులుగా కెవికె మల్యాల ప్రోగ్రామ్ కోఆర్డినేటర్, డాక్టర్ ఎస్ మాలతి, ప్రాథమిక వ్యవసాయ సహాయ సహకార సంఘం ధనసరి అధ్యక్షులు మట్రి రంగారావు, సహాయ వ్యవసాయ సంచాలకులు మహబూబాబాద్ డివిజన్ అజ్మీరా శ్రీనివాసరావు,కె వి కె మల్యాల శాస్త్రవేత్తలు డాక్టర్ రాంబాబు,డాక్టర్ క్రాంతి కుమార్,మండల వ్యవసాయ అధికారి కేసముద్రం బి వెంకన్న,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు,తోట వెంకన్న, ఆయా గ్రామాల అభ్యుదయ రైతులు, మండలంలోని ఆయా క్లస్టర్ల వ్యవసాయ విస్తరణ అధికారులు,రాజేందర్,శ్రీనివాస్,రవివర్మ,సాయిచరణ్‌లు పాల్గొన్నారు



# పార్టీని సవ్యంగా నడపడం చేతగాక ప్రత్యర్థులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న టిపిసిసి అధ్యక్షులు

## పేదవారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తే వ్యక్తిగతంగా అనుచితంగా మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

వాస్తవం : రామగుండం

ఈటెల రాజేందర్ వ్యక్తి కాదు ఆయన ఒక శక్తి.. అది గుర్తెరిగి మాట్లాడాలి ముదిరాజ్ కులస్తులు తిరగబడితే ఏమవుతుందో గత పాలకులకు తెలుసు...వెంటనే బే షరతుగా కాంగ్రెస్ పార్టీ ఈటెల రాజేందర్‌కు క్షమాపణ చెప్పాలి. భారతీయ స్వదేశీ కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు శీలం శ్రీనివాస్ ముదిరాజ్ హైదరాబాదులోని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ నియోజకవర్గ ప్రాంతంలో పేదవారి ఇండ్లు కూల్చుతున్నారని ఎంపీ ఈటెల రాజేందర్ దృష్టికి తీసుకువచ్చిస్తే వారికి అండగా నిలిచి ప్రభుత్వాన్ని ప్రశ్నించారని అందుకు ఆయన మాట్లాడిన మాటలను వక్రీకరిస్తూ టిపిసిసి అధ్యక్షులు ముదిరాజ్ కులాన్ని కించపరుస్తూ ఈటెల రాజేందర్‌ను నీది రెడ్డి కుల మా.. ముదిరాజ్ కులమా ... రెడ్డి లాగా మాట్లాడుతున్నావని..ఆక్షేపిస్తూ అవహేళనగా మాట్లాడడాన్ని తెలంగాణ ముదిరా జులు తీవ్రంగా ఖండిస్తున్నారు. అలాగే సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి రౌడీ లాగా ప్రవర్తిస్తూ రోడ్డుపై తీరుగనివ్వనని వ్యక్తిగతంగా దూషించడాన్ని ఖండిస్తున్నామన్నారు మీలాగా మేము సహనం కోల్పోయి మాట్లాడలేదని ఈటెల రాజేందర్ అన్న ఆదేశిస్తే అంతకుమించి మిమ్మల్ని కూడా రోడ్డుమీద తిరగకుండా అడ్డుకునే శక్తి సత్తా ముదిరాజ్ కులానికి ఉందని గుర్తుంచుకోవాలని శనివారం శీలం శ్రీనివాస్ ముదిరాజ్ ఒక ప్రకటనలో హెచ్చరించారు.




# కొనుగోలు చేసిన ధాన్యాన్ని తక్షణమే మిల్లులకు తరలించాలి

వాస్తవం : వలిగొండ

ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులనుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని తక్షణమే మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన మండలంలో ప్రొద్దుటూరు, ఏదుళ్లగూడెం లలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను,నాతాళ్లగూడెంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కొనుగోలు చేసిన ధాన్యం ఎట్టి పరిస్థితుల్లోనూ కేంద్రాల్లో నిల్వ ఉంచట్టానికి వీలులేదని వెంటనే మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రైతులతో మాట్లాడుతూ ధాన్యం తడిసిపోకుండా ముందస్తుగా రాశులపై టార్పాలిన్స్ ఏర్పాటు చేలనుకోవాలని, ప్యాడి క్లీనర్ ల తో ధాన్యాన్ని శుభ్రపరిచి నాణ్యత గల ధాన్యాన్ని విక్రయించాలని వారికి సూచించారు. రైతులు కొనుగోలు కేంద్రానికి తెచ్చిన ధాన్యం తేమశాతాన్ని పరిశీలించాలని, సదరు రైతు వివరాలతో రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అలసత్వం వహించొద్దని అన్నారు. ధాన్యం ఎగుమతి అయినా వెంటనే ట్రక్ షీట్ కట్ చేసీ రికార్డులలో నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వెంట రెవెన్యూ అధికారులు, ధాన్యం కొనుగోలు కేంద్రం సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చర్యలు

## హత్నూర మండల్ ఎస్సై కే, శుభాష్

వాస్తవం : హత్నూర



సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం పరిధిలోని జాతీయ రహదారులపై ఇటీవల అకాలంలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నందున మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సుభాష్ అన్నారు. అదేవిధంగా తమ ఇంట్లోని 18 సంవ త్సరాల లోపు వయసు ఉన్న మైనర్ల కు వాహనాలు ఇ చ్చినట్లయితే తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసు కొని కేసు నమోదు చేస్తామని ఎస్సై కే,సుభాష్ బుధవా రం ఒక ప్రకటనలో తెలిపారు. కార్ డ్రైవింగ్ నడిపేవారు తప్పకుండా సీటు బెల్ట్ ధరించాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పకుండా ధరించి తమ వాహనాలపై ఇద్దరికీ మించి ప్రయాణం చేయవద్దని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ రోడ్డు భద్రత చర్యలను అనుసరించి ప్రతి ఒక్కరూ రోడ్లపై ప్రయాణం చేయాలని సూచించారు. తద్వారా వారి ప్రాణాలకు ఎలాంటి హాని జరగకుండా ఉండడంతో పాటు ఎదుటి వారి ప్రాణాలకు కూడా ఇలాంటి హాని జరగకుండా ఉండడంతో పాటు ఎదుటి వారి ప్రాణాలకు కూడా ఎలాంటి హాని జరగదని కావున హత్నూర మండల ప్రజలకు స్థానిక పోలీస్ శాఖ వారికి సహకరించాలని తెలిపారు.

# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఎప్పుడు ఇస్తరు



## ప్రభుత్వాన్ని ప్రశ్నించిన బూడిద గణేష్

వాస్తవం : మంథని రూరల్

శనివారం మంథని మండలం పోతారం గ్రామంలో జరుగుచున్న ఉపాధి హామీ పని ప్రదేశం వద్ద కూలీలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వ్యవసా య కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ భూమిలేని నిరుపేద కూలీలకు సంవత్సరానికి 12,000 రూపాయలు ఇస్తామని గ్రామ సభలు నిర్వహించి సంబరాలు చేసుకున్నారు. కానీ ఈ గ్రామంలో ఒక్క కూలికి కూడా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఇంకెప్పుడు ఇస్తారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అలాగే ఉపాధి కూలీలకు నెలల తరబడి బిల్లులు పెండింగ్లో ఉన్నాయని ప్రభుత్వం ఇచ్చే కూలి కూడా పడడం లేదని ఉపాధి సమస్యల పరిష్కారానికి ఈనెల 20న మండల కేంద్రాల్లో జరిగే నిరసన కార్యక్రమాల్లో ఉపాధి కూలీలు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ మేట్ ఆర్ల సదానందంతో పాటు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## అకాల వర్షాల కారణంగా వడ్ల కొనుగోలు కేంద్రాలలో తడిసినా ధాన్యాన్ని సందర్శించినా ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్



వాస్తవం : తంగళ్లపల్లి

నిన్న కురిసిన అకాల వర్షానికి కొనుగోలు కేంద్రాలలో తడిసినా ధాన్యం ను సందర్శించి వాటిని కొంటామని చెప్పి రైతులకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది%...% ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ పొన్నాల పరశురాం,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి , జిల్లా కార్యదర్శి సత్తు శ్రీనివాస్ రెడ్డి , మండల ప్రధాన కార్యదర్శి కట్కం రాజశేఖర్, కొత్త రవి గౌడ్ ,మందటి తిరుపతి, కిషన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై ఉపముఖ్యమంత్రికి వినతి పత్రం



వాస్తవం : చర్ల

మండల పరిధిలోని పులిగుండాల పంచాయతీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి వినతిపత్రం అందజేశామని పులిగుండాల మాజీ సర్పంచ్ సోడి చలపతి తెలిపారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో పర్యటనలో భాగంగా పులిగుండాల గ్రామ పంచాయతీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని గ్రామపంచాయతీకి నిధులు మంజూరు చేయాలని, సమస్యలను పరిష్కరించాలని ప్రజా సమస్యలతో కూడిన వినతిపత్రం ఇవ్వగా వెంటనే స్పందించి కలెక్టర్ జితేష్ వి పాటిల్‌కి సిఫార్ చేయడం జరిగింది తెలిపారు ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ నల్ల దుర్గాప్రసాద్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా వైస్ చైర్మన్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రుంజా రాజా గౌంది లీలా ప్రసాద్ కాంగ్రెస్ నాయకులు నాగరాజు కాంగ్రెస్ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# తిరంగా ర్యాలీలో బిజెపి నాయకులు



వాస్తవం : రాజేంద్రనగర్

ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన నేపథ్యంలో తిరంగా ర్యాలీకి మద్దతుగా రంగారెడ్డి జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు పంతంగి భూపాల్ గౌడ్ ఆధ్వర్యంలో అత్తాపూర్ డివిజన్ బిజెపి నాయకులు ట్యాంక్ బండ్ కు తరలి వెళ్లారు.భారత సైన్యానికి మద్దతు తెలుపుతూ శనివారం హైదర్గూడా నుండి ట్యాంక్ బండ్ వరకు తలపెట్టిన తిరంగా ర్యాలీలో స్థానిక బిజెపి నాయకులు పాల్గొన్నారు. భారత్ పై ఉగ్రదాడులు చేస్తే పరిణామాలు ఎలా ఉంటాయో పాకిస్తాన్ కు తెలిసి వచ్చిందని రాజ్ భూపాల్ గౌడ్ అన్నారు. మన వీరోచిత జవాన్లు పాక్ ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసి తగిన బుద్ధి చెప్పారని ఆయన అన్నారు.ఈకార్యక్రమంలో నారా గూడెం మల్లారెడ్డి,మొంద్ర కొమురయ్య, రాచూరి రాజశేఖర్,సుల్గె వెంకటేష్,విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షం తడిసిన ధాన్యం రైతన్న కళ్ళల్లో కన్నీరు

### అన్నదాత గుండెల్లో మొదలైన గుబులు

### రైతుల కళ్ళల్లో కన్నీళ్లు



వాస్తవం : హత్నూర

హత్నూర మండలంలో వివిధ గ్రామాలలో అకాల వర్షం కారణంగా కోతకు వచ్చిన వరి నేలపాలు కాగా కళ్లాల్లో ఆరబోసిన వడ్లు తడిసి ముద్దయ్యాయి. అప్పులు చేసి పంటకు పెట్టుబడిగా పెడితే కనీసం పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేని ఈ కష్టకాలంలో అకాల వర్షం కారణంగా రైతన్నలు కష్టపడి పండించిన పంట చేతికి అందక ముందే వర్షాలతో రైతు కష్టమంతా వృధా అవుతుంది. రాత్రిం బవళ్లు పాడిన శ్రమంతా బిజీగా ఉంది నీటి పాలైన కన్నీరే మిగిలెన చేసింది. రైతులకు తీరని శోకాన్ని కలిగించింది.అదే అదే కాసాల గ్రామంలో ఓవైపు బానుడి భగభగలతో ప్రజలు ఉక్కిపోతకు గురవుతుంటే అర్ధరహితంగా మారింది. కనీసం పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు ఆపోతున్నారు నష్టం పోయిన పంటలను గుర్తించి ప్రభుత్వమే ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

# తాలూకాలోని ప్రతి గ్రామంలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల పంపిణీ

### మిషన్ భగీరథ మాజీ వాయిస్

### చైర్మెన్ ఉప్పల వెంకటేష్



వాస్తవం : మాడుగుల

మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి తాజా మాజీ జడ్పీటీసీ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ కల్వకుర్తి నియోజకవర్గం లోని ప్రతి గర్భిణీ స్త్రీ పండంటి బిడ్డకు జన్మనివ్వడానికి కచ్చితంగా ఆరోగ్యమైన మెడిసిన్ అవసరమని భావించి ప్రతి గర్భిణీ స్త్రీకి మెడికల్ కిట్టు అందించాలన సంకల్పంలో భాగంగా శనివారం కల్వకుర్తి నియోజకవర్గంలోని మాడుగుల మండలం ఆర్కపల్లి గ్రామపంచాయతీలో గర్భిణీ స్త్రీ కర్నాటి లావణ్య కు మెడికల్ కిట్ అందించి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ కల్లు రాజవర్ధన్ రెడ్డి, గిరికొత్తపల్లి ఎంపీటీసీ బ్రహ్మం గౌడ్, సుద్దపల్లి ఎంపీటీసీ వెంకటయ్య (చంటి),బిఆరెస్ గ్రామ అధ్యక్షులు జమీల్. మాజీ వార్డ్ మెంబర్ ఏర్పుల శివలింగం, గాయకులు చెన్నకేశవులు,బిఆరెస్వి నాయకులు యాచారం శంకర్, నాయకులు వంశి, దార్ల గణేష్, బండ మల్లేష్ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# రైతులకు నాణ్యమైన పత్తి విత్తనాలు అందుబాటులో ఉంచాలి

### తెలంగాణ పత్తి రైతుల సంఘం రాష్ట్ర కో కన్వీనర్ చెల్పూరి రాము



వాస్తవం : జమ్మికుంట

రైతులకు నాణ్యమైన పత్తి విత్తనాలు అందుబాటులో ఉంచాలని రైతు సంఘం రాష్ట్ర కో కన్వీనర్ చెల్పూరి రాములు అన్నారు. శనివారం రోజున రాము పార్టీ పాత్రికేయులతో మాట్లాడుతూ ఈసారి రుతుపవనాలు ముందే వస్తుండటంతో రాష్ట్రంలోనూ ఒనలు ముందుగానే కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ చేసిన సూచనలను ఆసరాగా చేసుకుని. రాష్ట్రంలో నకిలీ కంపెనీలు డబ్బు సంపాదన ధ్యేయంగా కల్తీ విత్తనాలు తయారు చేస్తూ రైతుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న అన్నారు.కల్తీ విత్తనాలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వికారాబాద్ జిల్లా కొండగల్ మండలం అంగడి రాయచూరులో శుక్రవారం రోజున సుమారు 40 లక్షల విలువైన 20 కింటాల నకిలీ పత్తి విత్తనాలను పోలీసులు సాధీనం చేసుకున్నారు అని అన్నారు. అదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల వారీగా వ్యవసాయశాఖ, పోలీస్, టాస్క్ ఫోర్స్, అధికారులు దాడులు నిర్వహించాలని.రైతులకు నష్టం కలిగించే నకిలీ విత్తనాలు, ఎరువులు, క్రయ విక్రయాలు చేసే వ్యాపారులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ శాఖ అధికారులు, జిల్లాల వారీగా వానకాలం సాగు విస్తీర్ణానికి రైతులకు సరిపడ నాణ్యమైన పత్తి విత్తనాలు, ఎరువులు, అందుబాటులో ఉంచాలని అన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ నీ తెలంగాణ పత్తి రైతుల సంఘం డిమాండ్ చేస్తుంది అన్నారు.

# మహిళా సంఘాల అభ్యున్నతికి వైఎస్ఆర్ మార్గం

## సీఎం రేవంత్ రెడ్డి



వాస్తవం : హైదరాబాద్

రాష్ట్రంలోని మహిళా స్వయం సహాయక సంఘాల (ఎస్ హెచ్ జి) సభ్యులకు ఆరోగ్య భద్రత కల్పించేందుకు ప్రభుత్వం ప్రతిజ్ఞబద్ధంగా పనిచేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. వి హబ్ ఆధ్వర్యంలో జరిగిన 'విమెన్ యాక్సిలరేషన్ ప్రోగ్రామ్' ప్రారంభోత్సవంలో సీఎం పాల్గొన్నారు. ఆయనతో పాటు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులకు ప్రత్యేక గుర్తింపు కార్డులు (యూనిక్ ఐడీ/ క్యూఆర్ కోడ్‌తో కూడిన) జారీ చేయాలని అధికారులకు సీఎం ఆదేశించారు. ఆరోగ్య పరీక్షలు, వ్యక్తిగత హెల్త్ ప్రొఫైల్స్ రూపొందించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలనా న్నరు. కోటి మంది కోటీశ్వరులే లక్ష్యం "తెలంగాణను వన్ ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దాలంటే కోటి మంది మహిళలు కోటీశ్వరులవ్వాలి. మహిళలను ఆర్థికంగా నిలబెట్టే దిశగా మహిళా సంఘాలకు మద్దతు అందిస్తున్నాం," అని సీఎం స్పష్టం చేశారు.సాధికారతకు పలు చర్యలు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో ఒక్కో మహిళకు నెలకు రూ.5000 ఆదా,మహిళా సంఘాలకే 150 ఆర్టీసీ బస్సుల నిర్వహణ హక్కు, రూ. 500కే గ్యాస్ సిలిండర్, పాఠశాలల నిర్వహణ బాధ్యత మహిళా సంఘాలకే,1.3 కోట్ల యూనిఫాం డ్రెస్ పంపిణీ బాధ్యత అప్పగింపు, పెట్రోల్ బంకులు, సోలార్ ప్లాంట్లకు అవకాశం, హైటెక్ సిటీ వద్ద మహిళల ఉత్పత్తులకు ప్రత్యేక మార్కెటింగ్ స్థలం, అభినందనకు అర్హమైన మహిళా శక్తి, "గత ఏడాది 20,000 కోట్ల రుణాలను మహిళలు పూర్తిగా తిరిగి చెల్లించడంతో ఆర్థిక క్రమశిక్షణకు నిదర్శనంగా నిలిచారు," అని సీఎం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రఘువీర్ రెడ్డి, వి హబ్ ప్రతినిధులు, వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలి

## కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ లను పారదర్శకంగా అమలు చేయాలి.తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ బి.రమాదేవి పెద్దపల్లిలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ 2 వ మహాసభలు



వాస్తవం : పెద్దపల్లి

పెద్దపల్లి లోని ప్రెస్ క్లబ్ లో తెలంగాణ ప్రజా ఫ్రంట్, పెద్దపల్లి జిల్లా 2 వ మహాసభలు జరిగాయి.ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య అధ్యక్షతన జరిగింది. సమాన్వయ కర్తగా గాండ్ల మల్లేశం వ్యవహారించాడు. వక్తలుగా తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ మంథని సంజీవ రావు,పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమారస్వామి లు మాట్లాడారు.తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ బి.రమాదేవి మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కమిటీ సింగరేణి ఓపెన్ కాస్ట్ ల విధ్వంసానికి వ్యతిరేకంగా, ఇటుక బట్టీలలో ఒరిస్సా కార్మికుల శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా దళితులపై, మైనారిటీ వర్గాల పై దాడులకు వ్యతిరేకంగా,రాజ్య హింస కు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించిందని అన్నారు.నాయకులు కామ్రేడ్ బెల్లి లలిత,మద్దిలేటి, నల్ల వసంత్,ఆకుల భూమన్న, గద్దర్ అమరత్వం తో ప్రజా ఉద్యమాలు ఉదృతంగా జరిగాయాన్ని అన్నారు.1947 లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తెలంగాణ కు రాలేదని సాయుధ పోరాటాల వల్లనే నైజం నుండి ప్రజలు స్వేచ్చా వాయువులు పీల్చుకున్నారని,1969 లో 370 మంది ఉద్యమకారులు అమరత్వం చెందారని అన్నారు.2004 లో శాంతి చర్చలు జరిగాయి.వరంగల్ ప్రణయ్ భాస్కర్ తెలంగాణ గురించి మాట్లాడితే చంద్రబాబు నోరు మూపించే ప్రయత్నాలు చేసాడు.తెలంగాణ గురుంచి మాట్లాడితే,ప్రజా కళా సమితి ద్వారా ప్రజా సమస్యలపై పాట పాడినందుకు బెల్లి లలిత క్కను 17 ముక్కలుగా నరికి చంపారని,గద్దర్ ను పోలీసు కాల్పులతో ఉద్యమం నుండి దూరం చేసే ప్రయత్నాలు ప్రభుత్వాలు చేశాయని అన్నారు.ఉద్యమాన్ని ఉదృతం చేయడంలో జనసభ ఏర్పడిందని ఆ నాయకత్వాన్ని ప్రభుత్వం భయభ్రాంతులకు గురించేసిందని అన్నారు.హైదరాబాద్ ను ఫ్రీ జోన్ గా చేయాలనీ ప్రభుత్వం భావించినప్పుడు గద్దర్ పిలుపుతో ఐక్య కార్యాచరణ ఉస్మానియా విద్యార్థులు చలో అసెంబ్లీ పిలుపు తో తెలంగాణ ఏర్పాటు కు మార్గం సులభమైందని అన్నారు.ఈ క్రమంలో డిశంబర్ 10 నా తెలంగాణ ప్రజా ఫ్రంట్ ప్రజా స్వామిక తెలంగాణ నినాదం తో ఆవిర్భావించిందని ఆమె అన్నారు.కోదండరాం ఆధ్వర్యంలో జేఏసీ ఏర్పడ్డ ప్రజలు టీపీఎఫ్ వెనకనే ఉన్నారని ఆమె అన్నారు.వరంగల్ డిక్లరేషన్ లో దళితులకు మూడు ఎకరాలు భూమి పంపిణీ చేయాలనీ,గిరిజనులు సాగుచేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని,ఓపెన్ కాస్ట్ లను రద్దు చేయాలనీ,రైతులు,కౌలు రైతులు,మహిళలు, విద్యార్థులు,అసంఘటీత కార్మికులు ఎదురుకొంటున్న సమస్యలపై పోరాటాలు ఉదృతం చేస్తున్న క్రమంలో 22 ప్రజా సంఘాలతో పాటు తెలంగాణ ప్రజా ఫ్రంట్ పై నిషేధం విధించిందని అన్నారు.ఈ సందర్భంగా సభలో కింద తీర్మాణాలను ప్రతిపాదించారు.1) కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ ను ఎత్తివేయాలని, మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలి.2) తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ లను అమలు చేయాలి.3) కాల్వ శ్రీరాంపూర్ మండలం కూనారం గ్రామం లో అన్యాక్రాంతం అయినా ప్రభుత్వ భూములను అర్హులైన పేదలకు పంపిణీ చేయాలి.4) ఓపెన్ కాస్ట్ లని రద్దు చేసి ఉపరితల గనులను పునారుద్దరించాలి.5) పెద్దపల్లి జిల్లా లో శ్రమ దోపిడీకి గురవుతున్న ఇటుక బట్టి కార్మికులు ఎదుర్కొంటున్నా సమస్యలను పరిష్కరించాలి.అవినీతి,అక్రమణలపై సమగ్ర విచారణ జరిపించాలి.జిల్లా మహాసభల సందర్భంగా జిల్లా కమిటీ ని ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా గుమ్మడి కొమురయ్య,ప్రధాన కార్యదర్శి గా పులిపాక రవీందర్, ఉపాధ్యక్షులుగా గాండ్ల మల్లేశం,సభ్యులుగా రాజు,అంజన్న,సుధాకర్ లను ఎన్నుకున్నారు.ఈ మహాసభల కార్యక్రమం లో పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమారస్వామి,రైతు సంఘం నాయకులు ముడిమడుగుల మల్లన్న, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బొంకూరి లక్ష్మణ్,ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి రవి,విరసం కరీంనగర్ జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య,దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్వాడి సుదర్శన్,ఎరుకల రాజన్న,జైపాల్ సింగ్,పీక కిరణ్,పుల్ల సుచరిత,శ్రీపతి రాజగోపాల్ గూళ్ల రాజు,బత్తారి ఆంజనేయులు,పొన్నం రాజమల్లయ్య,సుధాకర్,సరేందర్,రామిళ్ల బాపు, గట్టన్న,జగన్,బండి శంకర్,తదితరులు పాల్గొన్నారు.

# చెరువు పూడిక తీసి మాకు జీవనోపాధి కల్పించండి



## మునిసిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందించిన గ్రామస్తులు

వాస్తవం : క్యాతన్ పల్లి

క్యాతన్ పల్లి మునిసిపాలిటి పరిది లొ గల అమరవాది గ్రామస్తులు ఎం, డి, యకుబ్ అలి ఆద్వర్యంలో శనివారం మునిసిపల్ కమిషనర్ గాదె రాజు కు చెరువు సమస్యల పై వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమరవాది గ్రామస్తులు గత కొన్ని సంవత్సరాలుగా వ్యవసాయం చేసి జీవెంచేవారమని, చేరవు చుట్టు ప్రక్కల 100 ఎకరాల భూమి వున్నదని, ఫారెస్ట్ నుండి వచ్చే వాగు కు సింగరేణి ఈఉపరితల గని మట్టి చెరువు లోకి కొట్టుకు వచ్చి చెరువులో నీరు వుండడం లేదు అని, చెరువు లో నీరు వుండడం వలన పశువులకు నీరు అందుబాటులో ఉండేదని అన్నారు.వర్ష కాలం వరకు చెరువు పూడిక తీసి మాకు జీవనోపాధి కల్పించాలని కోరారు.ఈకార్య క్రమంలోనూనె శ్రీనివాస్, పెద్దపల్లి ఉప్పలయ్య, పోషం, వెంకటస్వామి, సమ్మయ్య, యాదగిరి, రవి,పాల్గొన్నారు.

# ఊరంతా పోతరాజుల ఆటలు



వాస్తవం : బాలాపూర్

లింగస్వామి జాతరలో భాగంగా శనివారం పోతరాజుల ఆటలు ఆకట్టుకున్నాయి. బాలాపూర్ మండల పరిధిని నాదర్గుల్ గ్రామ సమీపంలో గల లింగస్వామి గుట్టవద్ద జాతర ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా ఇంటింటి నుండి భక్తులు ఊరే ఊరేగింపుగా బయలుదేరి పుట్ట బంగారం తెచ్చి లింగస్వామికి గంగా పూజ, గంప జాతర నిర్వహించారు. పురవీధుల గుండా పోతరాజుల వేషధారణలో నృత్యాలు చేయడం ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంది.ఆదివారం స్వామివారి కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నారు.


